

స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కోసం అధికారులతో కలిసి కడ్తాల్‌లో స్థల పరిశీలన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# పిల్లల ఆరోగ్యంతోనే దేశ భవిత

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

ఆమనగల్లు , జూన్ 20: పిల్లల ఆరోగ్యంపై దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేసి మాట్లాడారు. మండల వ్యాప్తంగా 83 శాతం మందికి నులిపురుగుల మాత్రలు అందజేశామని వైద్యురాలు పరిక్షీత్ నరేందర్ తెలిపారు.

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమనగల్లు , కడ్తాల్, తలకొండపల్లి, మాడ్గుల, వెల్దండ తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉండి వివిధ సమస్యలతో కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యల పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆర్డీవో శ్రీనూనాయక్, తహసీల్దార్లు సన్మానించారు.

**నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మారుస్తా**

కల్వకుర్తి నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మారుస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులతో కలిసి వెల్దండ, కడ్తాల్ మండలాల్లో స్థలాలను పరిశీలించారు . ఈ మేరకు ఆయా మండలాల్లో స్థలాలను గుర్తించి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులకు సూచించారు. ఆయా కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీవో శ్రీనూనాయక్, జిల్లా లెప్రసీ అధికారి అరుణకుమారి, ఎంపీపీ నేనావత్ అనిత, తహసీల్దార్లు లలిత, ముంతాజ్, సునీల్, రంగారెడ్డి, రవికుమార్, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ వసంత, ప్రభుత్వ వైద్యాధికారి పరిక్షీత్ నరేందర్, డాక్టర్ నాగరాజు, ఎంపీహెచ్‌ఈవో తిరుపతిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాండు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# విత్తనాలను అందుబాటులో ఉంచాలి

**వ్యవసాయశాఖ అధికారి శ్రీలత**

కడ్తాల్, జూన్ 20: రైతులకు అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత అన్నారు. గురువారం మండలంలోని పలు విత్తనాల దుకాణాల్లో ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపుల్లోని విత్తనాలు, ఎరువుల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ దుకాణదారులు ఈ-పాస్ ద్వారానే ఎరువులు విక్రయించాలని తెలిపారు. రైతులకు విత్తనాలు విక్రయించినప్పుడు విధిగా రసీదులు అందించాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలను అమ్మి రైతులను మోసగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపుల ఎదుట ధరల పట్టికతోపాటు ఎరువుల నిల్వలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో అభినవ్, డీలర్లు పాల్గొన్నారు.



ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న ఏవో శ్రీలత

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

తుర్కయాంజాల్, జూన్ 20: మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. గురువారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు తమ కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చైర్‌పర్సన్‌ను కోరగా, ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అనంతరం పలు అభివృద్ధి పనులు, సాధారణ మెయింటనెన్స్ కోసం నిధుల కేటాయింపు కోసం తీర్మానాలు చేసినట్లు చైర్‌పర్సన్ పేర్కొన్నారు. సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ హరిత, కౌన్సిలర్లు ఐలయ్య, కల్యాణ్‌నాయక్, జ్యోతి, సునీల్, మల్లేశ్, ధన్‌రాజ్, మంగమ్మ, ఉదయశ్రీ, మాధవి, భాగ్యమ్మ, రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ

# డంపింగ్ యార్డు నిర్మాణ పనులు నిలిపి వేయాలి

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామస్తుల ఆందోళన**



చేవెళ్ల రూరల్, జూన్ 20 : గ్రామంలో చేపడుతున్న చెత్త డంపింగ్ యార్డు నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని మండల పరిధిలోని మహాలింగపురం అనుబంధ గ్రామం బయన్నగూడ గ్రామస్తులు గురువారం శంకర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మహాలింగాపురం 11వ వార్డులోని చెత్తను వేయడానికి బయాన్నగూడలో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేపడుతున్నారని, దీంతో మా గ్రామానికి ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొటుందని, నిర్మాణ పనులు ఆపివేసి వేరే చోట డంపింగ్ యార్డును నిర్మించాలని వారు అధికారులకు విన్నవించారు. ఎంపీవో గీత సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారికి నచ్చజెప్పడంతో వారు వెనుదిరిగారు. గ్రామస్తులు ఏనుగు నర్సింహారెడ్డి, పాపిరెడ్డి గారి కాంతి రెడ్డి, మాణిక్ రెడ్డి, నామాల బుచ్చయ్య, విఠలయ్య, మల్లారెడ్డి, ప్రశాంత్, ప్రకాష్, పాండురంగారెడ్డి, రజినీకాంత్, వెంకట్ రెడ్డి, రాములు, జి.బుచ్చయ్య, జి.మల్లేశం, వెంకటయ్య పాల్గొన్నారు.

# నర్సరీల్లో మొక్కల పరిశీలన

మంచాల, జూన్ 20 : మంచాల పంచాయతీ పరిధిలోని ఉపాధిహామీ పథకం కింద నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను గురువారం 15వ సామాజిక తనిఖీ సభ్యుడు మొక్కలు, ఉపాధి కూలీలు చేపట్టిన పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌పీ కె.మహేశ్, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**పాఠశాలల్లో అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు**



షాద్‌నగర్‌లో విద్యార్థినికి నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, జూన్ 20: పిల్లల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, నులిపురుగుల నివారణే లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవడం ద్వారా రక్తహీనతను నియంత్రిస్తుందని, పోషకాలను మెరుగుపరచడంతో పాటు ఏకాగ్రత మెరుగుపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి మాట్లాడుతూ నులిపురుగులు ఉన్న పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయని, వారందరికీ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేయించాలన్నారు. ఈ నెల 27న మళ్లీ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ పావని నర్సింహులు, ఎంఈవో శంకర్ రాథోడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, అప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, సీడీపీవో నాగమని, హెల్త్ సూపర్‌వైజర్లు చంద్రకళ, శ్రీరామ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, నాయకులు బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, రమేశ్, గౌస్, రవి, శ్రీకాంత్, ఏఎన్‌ఎంలు లక్ష్మి, మంజుల, ఆశలు పాల్గొన్నారు.

**అల్బెండజోల్ మాత్రలు పంపిణీ**

చేవెళ్ల రూరల్ : గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బండారి శ్రీనివాస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉన్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాల, తంగడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రఘుబాబు, కళాశాల అడ్మిషన్ ఇన్‌చార్జి, అధ్యాపకుడు మురళి, ఏఎన్‌ఎంలు ఎస్.మమ్మాదేవి, అనిత, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్, ఆశ వర్కర్ సుజాత, జీఎన్‌ఎం శిల్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

**కడ్తాల్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను జడ్పీటీసీ దశరథ్‌నాయక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, హెచ్‌ఎం జంగయ్య, నాయకులు నర్సింహ, అంజి, శ్రీనివాస్, శ్రీకాంత్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆమె వెంట వైస్‌చైర్మన్ మంగ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**నందిగామ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం నందిగామ ఎంపీపీ ప్రియాంకగౌడ్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఆమె వెంట ఎంపీటీసీలు కృష్ణ, కుమాస్వామిగౌడ్, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

**ఆదిబట్ల :** ఆదిబట్ల ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పరమేశ్ నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు బాబ్లీ పాల్గొన్నారు.

**వ్యక్తిగత శుభ్రత పాటించాలి**

**మొయినాబాద్ :** విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించాలని జడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. నులిపురుగుల నివారణ దినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నులిపురుగుల మాత్రలను వేశారు. కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎంపీడీవో సంధ్య, ఎంపీటీసీ మల్లేశ్, వైద్యురాలు వాణి, హెల్త్ సూపర్‌వైజర్ సునీత పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంరూరల్ :** చిన్నారులందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని దండుమైలారం, ఎలిమినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పూనం, మోహన్, ఎంపీటీసీ అనసూయ, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** మండల కేంద్రంలోని అంగన్‌వాడీ స్కూల్‌లో చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలను చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీడీపీవో శోభారాణి, డాక్టర్ వేదశ్రీ, వైభవ్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఏఎన్‌ఎం స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్స్ ప్రవీణ, ఉమా, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఎంపీపీ సుకన్యభాష నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.



కడ్తాల్ : మండల కేంద్రంలో ..




ఇబ్రహీంపట్నంలో మాత్రలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్రవంతి



చేవెళ్ల రూరర్ : తంగడిపల్లి ప్రాథమిక పాఠశాలలో..

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్, జూన్20: సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్యను అందుతున్నదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఫరూఖ్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడుల్లో ఇంగ్లిష్ మాధ్యమంలో తరగతులను బోధిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సంబంధిత శాఖ అధికారులు గ్రామాల్లో సంపూర్ణ సర్వే నిర్వహించి చదువుకు దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి. వెంకట్రాంరెడ్డి, ఎంఈవో శంకర్‌రాథోడ్, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, తిరుపతిరెడ్డి, సిద్ధార్థ, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సైన్స్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

మైక్రోసాఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాటా సైన్స్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం ప్రారంభించారు. విద్యార్థుల కోసం ఉచితంగా శిక్షణను ఏర్పాటుచేయడం సంతోషకరమని సంస్థ నిర్వాహకులను అభినందించారు. బీటెక్, బీఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ తరగతులు మూడు నెలల పాటు కొనసాగుతాయని సంస్థ నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యతోనే సమాజంలో గుర్తింపు

మంచాల, జూన్ 20: విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని యునైటెడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యుడు లట్టిపల్లి టిల్లురెడ్డి అన్నారు. గురువారం మంచాల మండలం జాపాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్‌పుస్తకాలను ఉపాధ్యాయులతో కలిసి వారు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జహీరుద్దీన్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు ఆదిబట్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశం

**హాజరుకానున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

ఆదిబట్ల, జూన్ 20: నేడు ఆదిబట్ల మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ సమావేశ మందిరంలో ఉంటుందని, పాలకవర్గ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# ధనుష్కోటిలో కిషన్‌రెడ్డి బ్యానర్ ప్రదర్శన




తుర్కయాంజాల్, జూన్ 20: రంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు తుర్కయాంజాల్ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ నాయకుడు మోహన్‌గుప్త. గురువారం తమిళనాడు రాష్ట్రం ధనుష్కోటికి చేరుకున్న ఆయన సముద్ర తీరాన బీఆర్‌ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఫొటోతో కూడిన బ్యానర్‌ను కుటుంబ సభ్యులతో కలిసి ప్రదర్శించి తనకు కిషన్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.

# ముమ్మరంగా 'భగీరథ' నల్లాలపై సర్వే



నల్లా సరఫరాను పరిశీలిస్తున్న పంచాయతీ అధికారి అనిల్‌రెడ్డి

యాచారం, జూన్ 20 : మండలంలోని కుర్మిద్దలో మిషన్ భగీరథ నల్లాలపై పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులు గురువారం సర్వే నిర్వహించారు. మిషన్‌భగీరథ నీటి సరఫరా ఎలా ఉంది. నీళ్లు సరిపడా వస్తున్నాయా..లేదా, నీటి వృథా జరుగుతుందా అనే కోణంలో ఇంటింటి సర్వే చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి అనిల్‌రెడ్డి కుర్మిద్దతో పాటు గిరిజన తండాల్లో సర్వే చేశారు. మిషన్ భగీరథ నీటిని సకాలంలో సరిపడా అందజేయాలని ప్రజలు అధికారులకు వివరించారు.

# ఆన్‌లైన్ పోటీ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

తుర్కయాంజాల్, జూన్ 20 : పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు స్థితిస్థాపకత, వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల్లో తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థులకు బహుమతులతో పాటుగా సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ, విద్యార్థులను అభినందించారు.



# నీట్ లీకేజీపై చర్యలు తీసుకోవాలి

**షాద్‌నగర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

షాద్‌నగర్, జూన్ 20: నీట్ లీకేజీపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు ఎన్. రాజు డిమాండ్ చేశారు. షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ పరీక్ష లీకేజీపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి నీట్ లీకేజీపై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీను, ఈశ్వర్‌నాయక్, పద్మారెడ్డి, రాజశేఖర్, మహమ్మద్, బాబు, భుజంగారెడ్డి, శేఖర్‌గౌడ్, సంతోశ్ పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

# మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం కమిటీ ఎన్నిక

కడ్తాల్, జూన్ 20: మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సీఐటీయూ హమాలీ సంఘం ఏరియా కన్వీనర్ పెంటయ్య, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి స్వప్న ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షురాలిగా లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శిగా వరలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా బుడ్డమ్మ, సాన, అలివేలు, భాగ్యమ్మ, బాలమణి, లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 24న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు.

# శ్రీవాణి సాంస్కృతిక సంస్థ మండల కమిటీ ఎన్నిక

షాబాద్, జూన్ 20: శ్రీవాణి సాంస్కృతిక సంస్థ షాబాద్ మండల శాఖ నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు శ్రీవాణి సాంస్కృతిక సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎల్.ఎన్ కన్నామాస్టర్, రంగారెడ్డిజిల్లా కమిటీ కో కన్వీనర్ సురేశ్ తెలిపారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీ వాణి సాంస్కృతిక సంస్థ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. కమిటీ మండల గౌరవ అధ్యక్షుడిగా కమాల్‌రెడ్డి, సలహాదారులుగా కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, మల్లయ్య, శ్రీనివాసచారి, మండల అధ్యక్షుడిగా జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాక్షులుగా రామచంద్రయ్య, సత్యనారాయణ, మల్లయ్య, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు, కోశాధికారిగా మాణిక్యం, సహాయ కార్యదర్శులుగా నరేశ్, సత్తయ్య, హన్మంతు, మహమ్మద్ హాజి, విఠల్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా విజయ్‌కుమార్‌రెడ్డి, గౌతమ్, జంగయ్య, మహేశ్వరం గురుస్వామి, భూపతి రమేశ్, గౌరవ సభ్యులుగా గోపాల్‌రెడ్డి, పరమారెడ్డి, శ్రీశైలం, రామచంద్రయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను విధిగా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో భజన కళాకారులు, వివిధ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రాళ్లు తేలిన రహదారి..

**నరకయాతన పడుతున్న ప్రయాణికులు**

**మరమ్మతులు చేపట్టాలని వాహనదారుల విజ్ఞప్తి**

పెద్దఅంబర్‌పేట, జూన్ 20: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం వనస్థలిహిల్స్‌లోకి వెళ్లే ప్రధాన రహదారి గుంతలు పడి అస్తవ్యస్తంగా మారింది. రాళ్లు తేలి ఎప్పుడూ వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. అక్కడే పాఠశాల ఉండటంతో చిన్నారులను తీసుకెళ్తున్న సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి.. రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

